## గంజాయి మత్తులో..
# రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిపై దాడి

ప్రాణాపాయస్థితిలో బాధితుడు

నిందితుడిని అరెస్ట్ చేయాలంటూ స్థానికుల ధర్నా

చర్యలు తీసుకుంటామన్న పోలీసులు

జవహర్‌నగర్, జూలై 14: గంజాయి మత్తులో ఉన్న యువకుడు రోడ్డుపై వెళ్తున్న మరో వ్యక్తిపై దాడి చేశాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో శనివారం రాత్రి చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. అంబేద్కర్‌నగర్ రాయన్నకాలనీలో నివాసి రాంబాబుపై గంజాయి మత్తులో ఉన్న శివ(పాతనేరస్తుడు) అకారణంగా దాడి చేశాడు. ఇనుప రాడ్డుతో దాడి చేయడంతో రాంబాబుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగానే ఉన్నదని బాధితుడి కుటుంబసభ్యులు చెప్పారు. గంజాయి మత్తుకు బానిసైన శివ, అతడి అనుచరులను వెంటనే శిక్షించాలంటూ స్థానికులు రోడ్డుపై బైఠాయించారు. దీంతో చాలా సేపు రోడ్డుపై వాహనాలు ఆగిపోయాయి. రెండు నెలల కిందటే జైలు నుంచి విడుదలయ్యాడని, శివపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు. జవహర్‌నగర్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ క్రయవిక్రయాలు ఎక్కడ జరిగినా.. సేవించినా.. వివరాలను పోలీసులకు ఇవ్వాలని సూచించారు. దీంతో అంబేద్కర్‌నగర్ కాలనీవాసులు శాంతించి, ధర్నా విరమించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 14: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ కథనం ప్రకారం.. లక్ష్మిగూడ నివాసి నరేందర్ మార్కెటింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై కాటేదాన్ నుంచి వస్తున్నాడు. మార్గం మధ్యలో స్ప్రింగ్ దలెస్ గ్రామ్ స్కూల్ సమీపంలో వెళ్తుండగా.. మహ్మద్ ఖయూముద్దీన్ హోండా బైక్‌తో నరేందర్ బైక్ హ్యాండిల్‌కు తగిలించాడు. దీంతో నరేందర్ కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మితిమీరిన వేగంతో వాహనాన్ని ఢీకొట్టడంతో నరేందర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





ముషీరాబాద్‌లోని ప్రధాన రహదారిలో పేరుకుపోయిన చెత్తాచెదారం

## రెండో పెండ్లికి భర్త సిద్ధం..

పోలీసుల సాయంతో అడ్డుకున్న భార్య

శంషాబాద్ రూరల్, జూలై 14 : భర్త రెండో పెండ్లి చేసుకుంటున్నాడన్న విషయం తెలుసుకున్న భార్య పోలీసుల సాయంతో పెండ్లిని అడ్డుకున్నది. ఈ ఘటన ఆదివారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.

ఎస్‌ఐ భాస్కర్ కథనం ప్రకారం.. పాతబస్తీ లాల్‌దర్వాజ ప్రాంతానికి చెందిన కవిత, సిద్ధార్థ దంపతులు. వీరిద్దరి మధ్య గొడవలు రావడంతో వేర్వేరుగా ఉంటున్నారు. అయితే, సిద్ధార్థ ఆదివారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామ శివారులోని ఉన్న ఓ ఫాంహౌజ్‌లో మరో యువతిని పెండ్లి చేసుకుంటున్నట్టు భార్యకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులకు సమాచారమిచ్చింది. పోలీసులు, కవిత ఘటనా స్థలానికి వెళ్లగా.. అక్కడ సిద్ధార్థ లేడు. కవిత ఇటీవల మొగలిపుర పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసింది. శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనపై కూడా కవిత ఫిర్యాదు మేరకు పూర్తి వివరాలు సేకరిస్తున్నట్టు ఎస్‌ఐ భాస్కర్ తెలిపారు.

## బావమర్ది చేతిలో బావ హత్య

అక్కను కొడుతున్నాడని కర్రతో దాడి



జవహర్‌నగర్, జూలై 14: అక్కను నిత్యం వేధిస్తున్నాడన్న కోపంతో బావమర్ది కర్రతో దాడి చేయడంతో బావ చనిపోయాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీరామ్‌నగర్‌కాలనీ నివాసి కానుగంటి రాజుగౌడ్(32), భవానీ దంపతులు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాజుగౌడ్ డ్రైవర్. అత్తమామలతో కలిసి రాజుగౌడ్ కుటుంబ సభ్యులు ఉంటున్నారు. శనివారం రాత్రి తాగిన మత్తులో భార్య భవానీని కొడుతుండగా.. అత్త అడ్డురాగా ఇద్దరిని రాజు గౌడ్ కొట్టాడు. ఈ విషయం భవానీ సోదరుడు చందుకు తెలిసింది. మా అక్క, అమ్మను కొడుతావా.. అంటూ కోపంతో కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాజుగౌడ్‌ను గాంధీ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజుగౌడ్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్కూటీ ఢీకొని వృద్ధురాలు మృతి

మరొకరి తీవ్రగాయాలు

శేరిలింగంపల్లి, జూలై 14: ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీ నివాసి కుర్మప్ప కామేశ్వరి (60) ఆదివారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ పాలపిట్ట సైక్లింగ్ పార్క్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్నది. మసీదుబండా వైపు నుంచి బొటానికల్ గార్డెన్ జంక్షన్ వైపు వస్తున్న హోండా యాక్టీవా ద్విచక్ర వాహనం అతివేగంగా దూసుకువచ్చి.. రోడ్డు దాటుతున్న కామేశ్వరిని ఢీకొట్టింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఓ ఆటోడ్రైవర్ చికిత్స నిమిత్తం కామేశ్వరిని సమీపంలోని కొండాపూర్ జిల్లా దవాఖానకు తరలించగా.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ప్రమాదంతోపాటు స్కూటీపై ఉన్న గీతు బాయికి సైతం తీవ్రగాయాలయ్యాయి. అపర్ణ అపార్టుమెంట్‌లో పనిచేస్తున్న గీతుబాయితోపాటు తన యాజమాని పిల్లలు తనీషా, అభియుక్త్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. కామేశ్వరి కుమారుడి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కూల్ డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చి..

కాచిగూడ, జూలై 14: మైసూర్ రైల్లో ప్రయాణించిన దంపతులకు కూల్ డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చిన దుండగులు బంగారు నగలు, నగదు, సెల్‌ఫోన్ దోచుకుపోయారు. ప్రస్తుతం ఆ దంపతులు నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన హిందూపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. కడప జిల్లా వెంపల్లి ప్రాంతానికి చెందిన వెంకటరాంరెడ్డి విశ్రాంత లెక్చరర్. కొడుకు బెంగళూర్‌లో ఉంటాడు. కూతురు హైదరాబాద్‌లో ఉంటున్నది. కొడుకును చూడటానికి బెంగళూర్‌కు వెళ్లి.. కూతురును చూడటానికి మైసూర్ రైల్లో బి-1 కోచ్‌లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యం హిందూపూర్ రైల్వేస్టేషన్ సమీపంలోకి రాగానే కింది బర్త్‌లో ఉన్న ఇద్దరు దుండగులు దంపతులతో మాటామాట కలుపుతూ.. వారికి కూల్‌డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చారు. దీంతో ఆ దంపతులు స్పృహ కోల్పోయి, మత్తులోకి వెళ్లిపోయారు. ఇదే అదునుగా భావించిన ఆ దుండగులు వెంకటరాంరెడ్డి బ్యాగులోంచి 8 గ్రాముల బంగారు నగలు, రూ.2వేల నగదు, ఖరీదైన సెల్‌ఫోన్‌ను దొంగిలించి పారిపోయారు. రైలు ఆదివారం కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చింది. వారు దిగకపోవడంతో అనుమానం వచ్చి.. ఆ బోగిలోని ప్రయాణికులు కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైద్య పరీక్షల కోసం కూతురు ఉండే కొంపల్లిలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. వెంకటరాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం హిందూపూర్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు కేసు బదిలీ చేసినట్లు కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



రవీంద్రభారతి, జూలై 14: భాగ్యనగర్ తెలంగాణ ఎన్‌జీవో (గచ్చిబౌలి) మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ నాయకుల అక్రమాలపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి ఎన్‌జీవో ఇండ్ల స్థలాల సాధన సమితి కోరింది. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షుడు పాండురంగారావు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. 2008లో నాటి ప్రభుత్వం ఏపీ ఎన్‌జీవో గచ్చిబౌలి మ్యూచుపల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ ప్రస్తుతం భాగ్యనగర్ తెలంగాణ మ్యూచుపల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీకి శేరిలింగంపల్లి మండలంలోని గోపన్నపల్లిలో సర్వే నంబర్ 36,37లలో 189,11 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. ఆ భూమిని ప్లాట్ల కింద అభివృద్ధి చేసి సీనియారిటీ ప్రకారం సభ్యులకు కేటాయించాల్సి ఉండగా.. హౌజింగ్ సొసైటీ నాయకులు ముత్యాల సత్యనారాయణగౌడ్, మరి కొందరు అక్రమాలకు తెరలేపి అనర్హులకు అవకాశం కల్పించి లాటరీ ద్వారా ఇండ్ల స్థలాలను కేటాయించారని వారు ఆరోపించారు.

# తెలుగు ఆర్టిస్టులకు అవకాశాలు కల్పించండి

చిక్కడపల్లి,జూలై 14 : తెలుగు సీరియల్స్, సినిమాల్లో తెలుగు ఆర్టిస్టులకు అవకాశాలు కల్పించాలని తెలంగాణ మూవీ, టీవీ, డిజిటల్స్ ఆర్టిస్ట్స్ యూనియన్ కోరింది. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సీఈఓ ఏవీఎస్ శేఖర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు రాజశేఖర్, ప్రముఖ సినీ యాక్టర్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద కళాకారులను గుర్తించి రేషన్‌కార్డు, డబుల్ బెడ్రూం, ఈఎస్‌ఐ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సంయుక్త కార్యదర్శి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నండూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సీఈఓ ఏవీఎస్ శేఖర్

## డ్రగ్స్ విక్రయం.. ఒకరి అరెస్టు

మల్కాజిగిరి, జూలై 14: జల్సాలకు అలవాటుపడి డబ్బు కోసం మత్తుపదార్థాలను తీసుకొచ్చి, అమ్ముతున్న యువకుడిని అల్వాల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన అశోక్‌కుమార్(25) కొన్ని నెలల కిందట నగరానికి వచ్చి మచ్చ బొల్లారం ధర్మారెడ్డికాలనీలో ఉంటూ స్టీల్ రేలింగ్ పనులు చేస్తున్నాడు. కొంతకాలంగా రాజస్థాన్ నుంచి మత్తుపదార్థాల (ఓపీఎం పౌడర్)ను తీసుకొచ్చి అమ్ముతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఓటీ పోలీసులు అశోక్ కుమార్ ఇంట్లో సోదాలు చేశారు. అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. ఇంట్లో 2కిలోల ఓపీఎం పౌడర్‌ను లభించింది. దాని విలువ దాదాపు రూ.2 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని అశోక్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఉరేసుకుని ఆత్మహత్య

శామీర్‌పేట, జూలై 14 : ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆదివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మూడుచింతలపల్లి మండలం, కేశవరం గ్రామానికి చెందిన కొంపల్లి సురేశ్(32) ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలతో ఇంట్లో ఉరేసుకున్నాడు. విషయాన్ని గమనించిన కుటుంబసభ్యులు, స్థానికులు చికిత్స నిమిత్తం ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించగా..అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

## నకిలీ పత్రాలతో స్థలాన్ని విక్రయించిన ముగ్గురి అరెస్టు


పీర్జాదిగూడ, జూలై14:నకిలీ పత్రాలు సృష్టించి ఇతరుల స్థలాన్ని విక్రయించిన ముగ్గురిని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని ఓల్డ్ బోయినపల్లికి చెందిన కటిక మాల, ఘాస్‌మండికి చెందిన సంగం జ్యోత్స్న, తుపాకి రాజు కలిసి చెంగిచర్లలోని రామకృష్ణ లే అవుట్‌లో ఉన్న ఓ వ్యక్తికి చెందిన 1000 గజాల స్థలాన్ని కాజేందుకు పథకం వేశారు. ఆ స్థలం యజమాని పేరుతో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి.. కొందరి పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. ఆ తర్వాత అదే స్థలాన్ని కొద్ది రోజుల తర్వాత నిందితుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకుని స్థలాన్ని అమ్ముకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సదరు స్థలం జీపీఏ హక్కుదారు ముల్లపూడి వెంకటసుబ్బారావు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో భాగంగా నిందితులైన మాల, జ్యోత్స్న, రాజును అరెస్టు చేసి, ఆదివారం రిమాండ్‌కు తరలించారు.

## బైక్ ఢీకొని చిన్నారికి గాయాలు

పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

జూబ్లీహిల్స్, జూలై 14: యూసుఫ్‌గూడ లక్ష్మీనరసింహనగర్‌లో ఆదివారం సాయంత్రం బైక్ ఢీకొన్న ఘటనలో 5 ఏండ్ల చిన్నారి తీవ్రంగా గాయపడింది. తల్లిదండ్రులతో పాటు బయటకు వెళ్లేందుకు వీధిలోకి వచ్చిన ఐదేండ్ల సమీరాను వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని ఆస్పత్రికి తరలించిన తల్లిదండ్రులు.. జరిగిన ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

## సీఎం రాక.. విద్యార్థుల అరెస్ట్



అల్లాపూర్,జూలై14: సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా విద్యార్థులను అక్రమంగా నిర్బంధిస్తున్నారని కూకట్‌పల్లి నియోజవర్గం బీఆర్‌ఎస్‌వీ నాయకుడు తూము నిఖిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జేఎన్‌టీయూకు సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో విద్యార్థి విభాగం నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం ఇబ్రహీంపట్నం ప్రాంతానికి సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో కూకట్‌పల్లికి చెందిన బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు తూము నిఖిల్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఇంట్లో శుభకార్యం ఉందని చెప్పినా వినకుండా పోలీసులు తనను బలవంతంగా తీసుకెళ్లారని నిఖిల్ ఆవేదన వ్యక్తం చేశారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు.. ఇద్దరి అరెస్టు



గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలోని బెల్ట్ షాపుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

శంషాబాద్ రూరల్, జూలై 14: బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు చేసి, అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ ఘటన ఆదివారం శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో నిఘా పెట్టిన పోలీసులు.. రెండు షాపులపై దాడులు చేశారు. అక్కడ అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గండిపేట మండలం, వట్టినాగులపల్లి ప్రాంతానికి చెందిన ఇంగోల్ వృశికేష్ భగవాన్ (29) గచ్చిబౌలి డోమినోజ్ పిజ్జా డెలివరీ బాయ్ పని చేస్తున్నాడు. శనివారం నానక్‌రాంగూడలో ఓ కస్టమర్‌కు పిజ్జా డెలివరీ చేసేందుకు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ విప్రో సర్కిల్ సమీపంలోని బీఎస్‌ఆర్ టెక్‌పార్క్ ఎదురుగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో తీవ్రగాయాలకు గురైన కృశికేష్ నగరంలోని గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

**WATER PROOFING**

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

**CHITS**

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

**OLD AGE HOME**

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

**PLOT FOR SALE**

★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★450 Acres Golf Resort Sandalwood Farm Plots. Just Pay 2 Lacks only, Balance is Equal Installments. Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

**PLOT FOR SALE**

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★కల్వకుర్తి మున్సిపాలిటీ లిమిట్స్‌లో INDP ఓపెన్ ప్లాట్స్, తిరుపతి బైపాస్ రోడ్‌కు దగ్గరలో, 40' రోడ్స్ All Devps.తో, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. గజం: రూ. 15-25 వేలు. Ph: 8639201611, 9849370812. NT-334247

**FLAT FOR SALE**

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

**WANTED**

jobs Apply Now!

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

**CHANGE OF NAME**

★I, Vangapelli Shakunthala W/o. Vangapelli Yadagiri, R/o. H.No. 6-155/2, X-Road, Thirumalagiri, Suryapet Dist. Changed my name from Vangapally Shakuntala to Vangapelli Shakunthala, and Changed My husband name also from Vangapally Yadagiri to Vangapelli Yadagiri. NT-325885

★I, MahediMohmedaliMulani S/o, Mohamadali R/o Kompally, Hyderabad, Cyberabad-Medchal, Telangana have changed my name to Mehandi Mohamadali Mulani for all purposes. NT-11447

★I, LAKSHMI BURLA. R/O: H.NO: 3 B , SPACE ONE, VASANTHA VALLEY, KONDAPUR, CYBERABAD-RANGAREDDY-500084. CHANGED MY NAME AS VIJAYALAKSHMI BURLA W/O: SUBBARAMI REDDY BURLA NT-327698

★We Sachin Chidambar Kulkarni and Amruta Sachin Kulkarni, R/O E-1204 Golfview Apartment, Nanakramguda, Hyderabad Telangana, changed the name of our minor son from AARUSH KULKARNI to AARUSH SACHIN KULKARNI as per the affidavit dated 5/7/2024 notary by Ms V R Madhavi and Aadhar card. NT-325762

★I, Pamshetty Jojappa, S/o Pamshetty Baltha Raju, R/o H/No-3-5-11, 3rd Floor, Street No-7, Beside Jain Mandir, Ramkote, Nampally, Hyderabad, Telangana - 500001. Have Changed My Name as Pamshetty Joseph Saviour. NT-15485

**LOST & FOUND**

★I, Gunds Ameeth Kumar S/o Gunda Manohar Swamy. R/o H No: 10-2/4, Manasa Nagar Colony, Peerzadiguda, Hyd, TG. I Lost My Original Sale Deed No: 4299/2010 and Passport No: p5069327 While I Was Travelling From My Home to Ravindrabharathi to My Personal Work. any Body Found Call: 9848258501 NT-32806

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

: 9182777202 | : 9182777125 | : 9182777126 | : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205





అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అమర జవాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిన్నారులు





గోల్కొండ కోటలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. గతవారం బల్కంపేటలో జరిగిన ఘటన మరవకముందే మరోసారి భక్తులపై లాఠీలతో విరుచుకుపడ్డారు. ఆదివారం గోల్కొండ కోటలో నిర్వహించిన మహంకాళి అమ్మవారి మూడోబోనం సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దీంతో ఒక్కసారిగా భక్తులు భయంతో పరుగులుపెట్టారు.